స్టేషన్‌ఘన్‌పూర్‌లో ధర్నా నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు

లైంగికదాడికి పాల్పడిన దుండగులను ఉరి తీయాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 20 : కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై లైంగిక దాడికి పాల్పడి హత్య చేసిన దుండగులను ఉరి తీయాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో కరాటే అసోసియేషన్, శ్రీసాయి వైష్ణవి, వివేకానంద ఒకేషనల్ కాలేజీల విద్యార్థులు, ఆర్‌ఎంపీల అసోసియేషన్, భజరంగ్‌దళ్ నాయకులు బస్టాండు నుంచి శివాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జూనియర్ డాక్టర్‌ను హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు పెసరు సారయ్య, వంగ శీను, శివ, పొదల రాజేశ్, రజాక్, బీజేపీ నాయకులు డాక్టర్ హేమంత్‌రాజ్, శరత్, విద్యార్థి సంఘం నాయకులు జగదీశ్, యూనస్, వినయ్, రెహమతుల్లా, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమ్మెకు సిద్ధమైన ఆరోగ్యశ్రీ సిబ్బంది..

జనగామ, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : ఆరోగ్యశ్రీ సిబ్బందికి వేతనాల పెంపు సహా ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. సమస్యలు పరిష్కరించాలని ఆరు నెలలుగా ప్రభుత్వానికి విన్నవించినా స్పందించకపోవడంతో ఈనెల 6న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చామని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్షుడు పీ లక్ష్మయ్య తెలిపారు. ఆరోగ్య మిత్రలకు ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించి, జీవో 60 ప్రకారం రూ.22,750 వేతనాన్ని ఇవ్వాలని, జీతభత్యాలు ఔట్ సోర్సింగ్ ద్వారా కాకుండా ట్రస్ట్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. వచ్చే పీఆర్సీలో రూ.35 వేల కనీస వేతనంతోపాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని, షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకోవాలి

జనగామ, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : రెన్యువల్ కోసం దివ్యాంగులు సదరం క్యాంపులో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ వసంత తెలిపారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రెన్యువల్ ఆర్థోపెడిక్ 10, మానసిక వికలాంగుల రెన్యువల్ (ఎంఐ) 3, (ఎంఆర్) రెన్యువల్ 4, కొత్తవారు 8 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. కొత్తవారికి మీ సేవలో స్లాట్ బుకింగ్ నిరంతర ప్రక్రియ అని, అందుబాటులోని మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ ప్రతిరోజు ఉంటుందని తెలిపారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించాలి

రఘునాథపల్లి, ఆగస్టు 20 : మండలంలోని కంచనపల్లిలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా నాయకుడు రాపోలు రామ్మూర్తి మాట్లాడుతూ అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే శ్రీహరి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారని ఆయన వెల్లడించారు. ఈ క్రమంలో సబ్‌స్టేషన్‌లో సిబ్బందితో సమీక్ష నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓరగంటి మనోహర్, వెంకటనర్సయ్య, రాజేందర్, అనిల్, హరీశ్ పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేయాలి

జఫర్‌గఢ్, ఆగస్టు 20 : అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ వర్తింప చేయాలని కోరుతూ మండలంలో కూనూరు రైతులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికైనా రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అనుమాండ్ల రాజు, మూల రాఘవరెడ్డి, సాదరపల్లి రాకేశ్, బేతెల్లి రవీందర్‌రెడ్డి, మూల సురేందర్, సుతారి అశోక్ కుమార్, ఇనుగాల చంద్రారెడ్డి, సకినాల పరశురాములు, నస్కూరి ఏలియా, కాటం రవీందర్‌రెడ్డి, సుతారి రాంచందర్, దేవేందర్, సంపత్, సుధాకర్ పాల్గొన్నారు.

కూనూరులో ధర్నా నిర్వహిస్తున్న రైతులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-AII

CHANGE OF NAME
I, the undersigned KATTEKOLA VENKATRAMA RAO (Old Name), previously called KATTEKOLA VENKTRAM RAO (Old Name) and Residing at H.No. 2-12-294/1, Vidyaranyapuri, Opp: KUC 2nd Gate, Hanumakonda Dist.-506009, T.S. India and Solemnly Declare.

CHANGE OF NAME
★I, KOMATI BHARATHWAJA (New Name) Previously called KOMATI BHARADWAJA (Old Name), S/o KOMATI KISHORE R/o., H.No. 11-21-103, Snehanagar, Kashibugga, Warangal district-506002, T.S. solemnly declare.
NTW-17202

CHANGE OF NAME
★I, GANGISHETTI SREENIVASULU (New Name) previously called GANGISETTI SRINIVASULU (Old Name), S/o GANGISHETTI NARASAIAH R/o H.No. 9-10-138, Pinnavari Street, Warangal district - 506002, T.S. solemnly declare.
NTW-17201

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌కు మంత్రి పొంగులేటి ఆదేశం

చీటకోడూరు రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : వచ్చే ఐదు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్‌కుమార్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ జిల్లాలోని మేధావులు, సీనియర్ సిటిజన్స్‌తో కన్సల్టేషన్ వర్క్‌షాప్ నిర్వహించి రెవెన్యూ యాక్ట్‌పై అభిప్రాయాలు సేకరించాలన్నారు. పెండింగ్ ఎల్‌ఆర్‌ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రెవెన్యూ చట్టంపై జిల్లాల్లో ఈ నెల 23, 24తేదీల్లో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో సదస్సు నిర్వహించి అభిప్రాయాలను సేకరించాలని పేర్కొన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, డీపీవో స్వరూప, జడ్పీ సీఈవో సరిత, డీఆర్డీవో వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బందులు రానివ్వొద్దు..

జనగామ పట్టణానికి తాగునీరందించే చీటకోడూరు రిజర్వాయర్ ద్వారా నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం రిజర్వాయర్‌ను పరిశీలించిన కలెక్టర్ నీటి మట్టం (ఇన్ ఫ్లో) పెరుగుదల వివరాలను సంబంధిత నీటిపారుదల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి చీటకోడూరు రిజర్వాయర్‌కు సరైన విధంగా నీటి పంపిణీ జరుగుతుందని, రోజుకు ఐదు సెంటీమీటర్ల చొప్పున నీటి మట్టం పెరుగుతోందన్నారు. ప్రజల తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల ఈఈ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారులు, పోలీసుల వైఖరి సరికాదు'

జనగామరూరల్, ఆగస్టు 20 : ఇంటి నిర్మాణం విషయంలో తనపై భౌతిక దాడులకు పాల్పడిన తన సోదరులతో ఏర్పడిన వివాదంలో అధికారులు, పోలీసులు ఏకపక్ష వైఖరి అవలంబిస్తున్నారని మాజీ ఎంపీపీ యాదగిరిగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన ఎర్రగొల్లపహడ్‌లో విలేకరులతో మాట్లాడారు. తనకు మాత్రమే వర్తించాల్సిన నిర్మాణ స్థలంలో మా నాన్నకు అధికారులు అనుమతులు ఇచ్చి పనులు నిలిపి వేశారని ఆరోపించారు. దీనిపై కోర్టును ఆశ్రయించగా న్యాయం తన వైపు ఉందని తన సోదరులు కక్షపూరితంగా ఒత్తిడి చేయిస్తూ ఇంటి నిర్మాణ పనులు నిలిపి వేయిస్తున్నారని అన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

పొట్టిగుట్ట తండాలో తాగునీటి కోసం ఆందోళన

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

రఘునాథపల్లి, ఆగస్టు 20 : మండలంలోని పొట్టిగుట్ట తండాలో కొద్ది రోజులుగా తాగునీటి సమస్య నెలకొనడంతో మంగళవారం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ మూడు వారాల నుంచి తండాకు నీరందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిందెడు నీళ్ల కోసం వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇంటికి వచ్చిన బంధువులు, చుట్టాలు నీటి కోసం నానా పాట్లు పడ్డారని ఆవేదన చెందారు. పంచాయతీ కార్యదర్శి మంగళవారం ఉదయం ట్యాంకర్‌ను పంపగా ఒక్కొక్కరు రెండు బిందెల చొప్పున పట్టుకున్నారని ఆయన వివరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ లాలీ, సోనీ, బుజ్జి, అంజయ్య, మహేశ్, శాంతి, శంకరయ్య, రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు బీసీలు ఐక్యంగా ఉద్యమించాలి

ఐఎల్‌పీఏ నాయకులు సాయిని నరేందర్

సమావేశంలో మాట్లాడుతున్న సాయిని నరేందర్

జనగామ, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : తరతరాలుగా అణిచివేతకు గురవుతున్న బీసీలు తమ హక్కుల సాధనకు పోరాడాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు సాయిని నరేందర్ అన్నారు. జనగామ బార్ అసోసియేషన్‌లో ఎలగందుల చంద్రబుుషి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన సదస్సు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బీసీల సమస్యలపై ఈనెల 25న హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్‌ఆర్ట్స్ ఆడిటోరియంలో జరిగే ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసం తెలంగాణ న్యాయవాదులు పోరాటం చేసినట్లుగా అణిచివేత నుంచి విముక్తి కోసం బీసీ న్యాయవాదులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో బీసీ హక్కులకు చోటివ్వలేదని, ఆర్టికల్ 340 ప్రకారం బీసీల అభివృద్ధికి కావాల్సిన నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించారన్నారు. బ్రిటిష్ పాలనలో 1931 లో తప్ప ఇప్పటి వరకు బీసీ జనగణన చేయలేదన్నారు. ప్రధానంగా ఈ విషయంలో బీజేపీ, కాంగ్రెస్ దొంగాట ఆడుతున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎల్‌పీఏ రాష్ట్ర నాయకులు మాధవకృష్ణ, సిక్కుల భిక్షమయ్య, పూస మల్లేశ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నక్క సిద్ధులు యాదవ్, ఉపాధ్యక్షులు బాలకిషన్ గౌడ్, కోశాధికారి చెరుకు చంద్రశేఖర్, క్రీడా కార్యదర్శి పసునూరి మురళి, న్యాయవాదులు మధుసూదన్, మంచాల రవీందర్, గాజుల రవీందర్, సిద్ధిరాములు, హరీశ్, స్వప్న, జ్యోత్స్న, ఉమాదేవి, నరసింహ, రవికుమార్, ముజీబ్, పానుగంటి శ్రీనివాస్, కోట శంకర్, రాజశేఖర్, బాలరాజు, నరసింహ, రవి, స్వామి, సుదర్శన్, కవిత, రేణుక, రాధిక, రేఖ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్ల ఏర్పాటు

కొడకండ్ల, ఆగస్టు 20 : కొడకండ్ల నుంచి మొండ్రాయి వెళ్లే రహదారిపై మండలంలోని రామవరం చెరువు వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, ఎఎస్సై రమేశ్ నేతృత్వంలో వీటిని ఏర్పాటు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసినట్లు డీసీపీ రాజ మహేంద్రనాయక్ తెలిపారు. ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని, వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

రామవరం చెరువు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న రాజమహేంద్రనాయక్

పెత్తందార్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

పాలకుర్తి రూరల్, ఆగస్టు 20: నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో రజకులను సాంఘిక బహిష్కరణకు గురిచేసిన పెత్తందార్లను కఠినంగా శిక్షించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదునూరి మదార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజకులతో కలిసి ధర్నా నిర్వహించారు. మదార్ మాట్లాడుతూ రజకులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్యాల వెంకన్న, జ్యోతి యాదగిరి, లొంక ఐలయ్య, పోలాస వేణు, చిట్యాల నాగన్న, రాచూరి రాజు, పర్శరాములు, ఎల్లయ్య, రాములు పాల్గొన్నారు.

మోడల్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని వినతి

స్టేషన్‌ఘన్‌పూర్‌ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం ఇస్తున్న కాలనీ వాసులు.

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 20 : డివిజన్ కేంద్రంలోని మోడల్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కోరారు. ఈ మేరకు మంగళవారం హనుమకొండలోని కడియం శ్రీహరి నివాసంలో వారు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అక్కనపల్లి అంజయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ యాకూబ్ పాషా మాట్లాడుతూ 1999లో ప్రైవేటు భూమి కొనుగోలు చేసి మోడల్ కాలనీ ఏర్పాటు చేసి 211 మందికి పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. కొందరు ఆర్థిక ఇబ్బందులతో పక్కా గృహాలు నిర్మించుకోలేదన్నారు. కొందరికి ఇంటి నంబర్లు రాక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, వినయ్, హీరాసింగ్, ఆంజనేయులు, సతీశ్‌కుమార్, లక్ష్మణ్, మీనాచారి, తిరుపతి, బాలు, యాకయ్య, సత్తయ్య, రాజేందర్, యాకరాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై దృష్టి పెట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో మల్లికార్జున్

బచ్చన్నపేట, ఆగస్టు 20 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో మల్లికార్జున్ సూచించారు. మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, వైద్యులు,హెచ్‌ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మల్లికార్జున్ మాట్లాడుతూ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయి అధికారులు బృందంగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి పర్యవేక్షించి జ్వరాలు, వాంతులు, విరేచనాలు, ఇంకా ఏమైనా ఇబ్బందులతో బాధపడుతున్నారా అనే విషయాలపై సర్వే చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జ్వరం వస్తే వారిని పరీక్షించి వైద్యులకు సమాచారం అందించాలన్నారు. ప్రతిఒక్కరూ వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. ఈ.కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్యులు, ఆశ వర్కర్లు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

తుమ్మ సముద్రంకుంట తండా తీజ్ వేడుకల్లో గిరిజనులు

తండాల్లో ఘనంగా తీజ్ వేడుకలు

పాలకుర్తి రూరల్, ఆగస్టు 20: మండలంలోని టీఎస్‌కే తండా, దుబ్బతండా జీపీల్లో భూక్యా తిరుపతినాయక్ ఆధ్వర్యంలో తీజ్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన నాయకులు మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు దారవత్ బాలునాయక్, భూక్య రమేశ్ నాయక్, దరావత్ మంగ్యానాయక్, బానునాయక్, గోర్యా, ఆలు నాయక్, గుగులోతు వాసునాయక్, దేవానాయక్, దేవేందర్, వీరన్న, రవి, గోపాల్, దారవత్ దేవేందర్, రవి పాల్గొన్నారు.

బెల్టుషాపులకు మద్యాన్ని తరలిస్తున్న ఆటోపై దాడి

బచ్చన్నపేట, ఆగస్టు 20 : మద్యాన్ని బెల్టుషాపుల్లో విక్రయించేందుకు ఆటోలో తరలిస్తుండగా గ్రామస్తులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పడమటికేశ్వాపూర్ శివారు లింగంపల్లిలో స్థానికులు ఇటీవల బెల్టుషాపులను నిషేధించారు. గ్రామానికి చెందిన మందుబాబులు కొందరు పడమటికేశ్వాపూర్‌కు వచ్చి బెల్టు షాపుల్లో మద్యం తాగి పోతున్నారు. దీంతో మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో బెల్ట్‌షాపు యజమానులు సోమవారం బచ్చన్నపేటలోని వైన్స్ షాపుల నుంచి మద్యాన్ని ఆటోలో తరలిస్తుండగా గ్రామస్తులు దాడి చేశారు. ఆటోలోని 11 కాటన్ల మద్యం సీసాలను ధ్వంసం చేయడంతో పాటు మరికొన్ని బాటిళ్లను ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయమై బెల్ట్‌షాపులు యజమానులు దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

పాలకుర్తిలో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

పాలకుర్తి రూరల్, ఆగస్టు 20: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను పాలకుర్తిలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ దవాఖానలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, గంగు కృష్ణమూర్తి, బైర్ భార్గవ్, చిలువేరు కృష్ణమూర్తి, కారుపోతుల శ్రీనివాస్, గడ్డం యాకసోమయ్య, జలగం కుమార్, గుగ్గిళ్ల ఆదినారాయణ, గోనె మహేందర్, లావుడ్యా భాస్కర్, బైకాని ఐలేశ్, గాదెపాక భాస్కర్, బండిపెల్లి మణెమ్మ, ఏలూరి పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల ఎల్లయ్య, గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్, వేముల వెంకట్, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఆగయ్య, మసూద్, బాలమణి, వేణువందన, ఎద్దు హరీష్, నారాయణరెడ్డి, గంగరబోయిన మహేందర్ పాల్గొన్నారు.

అంతిమ యాత్రలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

విక్రంకు మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి

దేవరుప్పుల, ఆగస్టు 20: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ తిరుమలేశ్ సోదరుడు శీల విక్రం(55) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విక్రం మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు పల్లా సుందరరాం రెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, ఏల సుందర్, వంగ అర్జున్, కుతాటి నర్సింహులు, తోటకూరి కిష్టయ్య, కాసాని ఎర్రయ్య, గండిపల్లి యాకయ్య, పానుగంటి గిరి తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సుకు దరఖాస్తులు అందించాలి

జనగామ, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ) : చేనేత, టెక్స్‌టైల్ టెక్నాలజీలో మూడేళ్ల కాల పరిమితి గల డిప్లొమా కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తులు అందించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. పదో తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. 2024 ఆగస్టు 7 నుంచి 2024 ఆగస్టు 31 వరకు పూర్తి చేసిన దరఖాస్తులు హైదరాబాద్ నాంపల్లి చేనేత భవనం, జిల్లా సహాయ సంచాలకులు, చేనేత జౌళీ శాఖ కార్యాలయంలో అందచేయాలన్నారు.

ఉపాధ్యాయురాలిపై కోతుల దాడి

గాయపడిన సుజాత

బచ్చన్నపేట, ఆగస్టు 20 : మండలంలోని బండనాగారంలో ఉపాధ్యాయురాలిపై వానరాలు దాడి చేశాయి. వివరాల్లోకి వెళ్తే.. బండనాగారం యూపీఎస్‌లో టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సుజాత మంగళవారం పాఠశాల ఆవరణలో ఉండగా కోతులు దాడి చేశాయి. ఈ ఘటనలో ఆమె పడిపోవడంతో చేయి విరిగింది. దీంతో బాధితురాలిని దవాఖానకు తరలించారు. ప్రధానోపాధ్యాయుడు సిద్ధయ్య మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో వానరాలతో ఇబ్బందిపడుతున్నామని తెలిపారు. అధికారులు స్పందించి వీటి నివారణకు కృషి చేయాలని స్థానికులు కోరారు.

మొరం టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 20 : మండలంలోని ఇప్పగూడెంలో అధిక లోడుతో వెళ్తున్న మొరం టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. ఇప్పగూడెం శివారు ఏనె నుంచి నిత్యం మొరం టిప్పర్లు అధిక లోడుతో వెళ్తుండడంతో రోడ్లతోపాటు మంచినీటి పైపులైన్లు ధ్వంసమవుతున్నాయి. దీంతో ఆందోళన చెందుతున్న స్థానికులు మంగళవారం సాయంత్రం మొరం టిప్పర్లను అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మూడు టిప్పర్లను ఠాణాకు తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ జీ వేణు విలేకరులకు తెలిపారు.

ఏఈవోలకు వినతి పత్రాలను అందిస్తున్న రైతులు

రుణమాఫీ కోరుతూ వినతిపత్రాలు అందజేత

జఫర్‌గఢ్, ఆగస్టు 20 : పంట రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు మంగళవారం రైతు వేదిక వద్ద అధికారులకు వినతిపత్రాలు అందించారు. రుణమాఫీ అమలు కాని రైతులు వినతి పత్రాలను అందించాలని ప్రకటించిన అధికారులు వినతిపత్రాల స్వీకరణ లోనూ ఆంక్షలు పెట్టారు. రైతులకు రూ.2 లక్షల లోపు రుణం ఉండి మాఫీ కాకుంటే వినతిపత్రాలు ఇవ్వాలని వ్యవసాయశాఖ అధికారులు తెలుపడంతో వచ్చారు. అధికారుల తీరుపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు తాము ఏమీ చేయలేమని, ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నామని తెలుపడం గమనార్హం.

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న డీపీవో స్వరూపారాణి

పనులు పూర్తికాకుండానే కూలిన డ్రైనేజీ

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 20 : ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ కొరవడి అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తున్నది. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీ 15, 16 వార్డుల్లో సుమారు రూ.4 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యత లేకపోవడంతో కూలిపోయింది. గమనించిన స్థానికులు ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డీపీవో స్వరూపారాణి నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ డ్రైనేజీ పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు డబ్బులు చెల్లించలేదని, దీని నష్టాన్ని కూడా అతడే భరిస్తాడని తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదించి పనులు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. పంచాయతీ కార్యదర్శి ఏదునూరి సత్యం, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, నాయకులు అంబటి కిషన్, జేడీ రమేశ్, దేవాదాస్, రవి పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

రాజ్‌కుమార్‌తో పద్మశాలి సంఘం మండల నాయకులు

చిల్పూరు, ఆగస్టు 20 : పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వల్లకాటి రాజ్‌కుమార్ ఎన్నికైన సందర్భంగా మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్. మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు, దోర్లనాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జిల్లా వార్తలు 9వ పేజీలో